## బాధ్యతలు స్వీకరణ



పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో స్పోర్ట్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్‌గా కే శివ సేనారెడ్డి గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. క్రీడాభివృద్ధికి కృషిచేస్తానని, యువ క్రీడాకారులకు సహకారం అందించి రాష్ట్రానికి పేరుకు వస్తానని అన్నారు.

- శేరిలింగంపల్లి

## అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎఫ్ డీవై రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేశ్

మాదాపూర్, జూలై 13 : మత్తు పదార్థాల విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని ఏఐఎఫ్ డీవై రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేశ్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్‌లో శనివారం రాష్ట్ర కమిటీ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు కర్ర రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత ఓట్లను కొల్లగొట్టడానికి ఉద్యోగ, ఉపాధి హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక పెట్టుబడిదారులు, కార్పొరేట్ వ్యక్తులకు రాయితీలు కల్పిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# మొక్కలు నాటి .. పర్యావరణాన్ని కాపాడాలి



కేపీహెచ్‌బీ కాలనీలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు శ్రీనివాస్‌రావు, సత్యనారాయణ



దుండిగల్ : నందనవనం పార్కులో మొక్క నాటుతున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 13 : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని, ఖాళీ ప్రదేశాలతో పాటు ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. శనివారం కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్‌లో చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, జూపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంక్రీట్ జెంగిల్‌లా మారిన నగరంలో రోజు రోజుకూ పచ్చని చెట్లు తగ్గిపోతున్నాయని తద్వారా కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందన్నారు. మొక్కలు నాటడం వల్ల పచ్చదనంతో పాటు ఆహ్లాదకరమైన స్వచ్ఛమైన గాలి లభ్యమవుతుందన్నారు. మరోవైపు పర్యావరణ సమతుల్యత సాధించడం వల్ల ప్రకృతి అనర్థాలు తగ్గుతాయన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వనమహోత్సంలో భాగస్తులు కావాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, రాజేశ్‌రాయ్, రాఘవ, వివిరావు, ఉద్యానవన విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

### మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

దుండిగల్, జూలై 13 : మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని,4వ డివిజన్ నందనవనం పార్కులో శనివారం జరిగిన 'వన మహోత్సవం' కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై కమిషనర్ రామకృష్ణ రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో విధిగా మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలోకార్పొరేటర్లు శ్రీరాములు,చిట్ల దివాకర్, గంగయ్యోల శ్రీనివాస్ యాదవ్, మహిళా నాయకురాలు సబిత జలంధర్‌రెడ్డి, ప్రగతినగర్ సీనియర్ నాయకులు సురేంద్రకుమార్ యాదవ్, సుబ్బు, యుగేంధర్‌రెడ్డి హరితహారం విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళలు ఆర్థికంగా ఎదగాలి..

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని మేయర్ నీలాగోపాల్‌రెడ్డి అన్నారు.నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి,16 వ డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో వెన్నెల పొదుపు సంఘం, మహిళా శక్తి అమ్మ ఆదర్శ ప్రభుత్వపాఠశాల యూనిఫాం స్టిచ్చింగ్ కేంద్రాన్ని శనివారం మేయర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజు పాల్గొన్నారు.

### విధిగా మొక్కలు నాటాలి

ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని దుండిగల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి కృష్ణ అన్నారు.'వన మహోత్సవం' లో భాగంగా శనివారం ఆమె మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ తుడుం పద్మారావు, కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణరావుతో కలిసి బహదూర్‌పల్లిలోని డబుల్‌బెడ్‌రూంల వద్ద మొక్కలు నాటారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మానవమనుగడకు చెట్లే ప్రధానమని, పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అనంతరం స్థానికులకు పలు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భరత్‌కుమార్, నాయకుడు సగ్గిడి శ్రీను పాల్గొన్నారు.



దుండిగల్ : మొక్కలను పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి కృష్ణ, వైస్ చైర్మన్ తుడుం పద్మారావు

## సమస్యల పరిష్కారానికి పాటుపడుతా..



ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల నుంచి ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఇతర పార్టీల శ్రేణులు, ప్రజలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి తమ కాలనీల్లో నెలకొన్న సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ఆయా విభాగాల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

- కుత్బుల్లాపూర్



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిశారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

- దుండిగల్



## మౌలిక వసతులు కల్పిస్తా ..

దుండిగల్, జూలై 13 : మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పలుప్రాంతాలకు చెందిన ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో తాగునీరు, వీధిదీపాల ఏర్పాటు, భూగర్భ డ్రైనేజీ నిర్మాణం వంటి వసతులు కల్పించాలని కోరారు. వర్షాకాలంలో మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లి దుర్వాసన వస్తున్నదని తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని కృష్ణను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.



## మెడికల్ కిట్లు పంపిణీ..

అల్లాపూర్, జూలై 13 : పర్వత్‌నగర్, బోరబండ, ఐడీపీఎల్ ప్రాంతాల్లో ఉన్న 120 మంది లెప్రసీ బాధితులకు లెప్రాసొసైటీ సహకారంతో ఎన్‌టీపీసీ వారు, స్లాబ్ (సొసైటీ ఆఫ్ లెప్రసీ ఎఫెక్టెడ్ పర్సన్స్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రమేశ్ మెడికల్ కిట్లు, టబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. ఎన్‌టీపీసీ సంస్థ ముందుకు వచ్చి బాధితులకు మెడికల్ కిట్లను పంపిణీ చేయడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మరియమ్మ, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

గండిమైసమ్మ నుంచి డీ.పోచంపల్లికి వెళ్లే దారిలో రెండు నెలల నుంచి భూగర్భ డ్రైనేజీ పొంగి రోడ్డుపై ప్రవహిస్తున్నది. దాంతో స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చుట్టుపక్కల వారు దుర్వాసన రావడంతో రోగాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. సమస్యపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందంటున్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

- దుండిగల్





## అభివృద్ధికి బాసటగా నిలువాలన్నదే లక్ష్యం

మాదాపూర్, జూలై 13: శేరిలింగంపల్లి అభివృద్ధికి బాసటగా నిలవాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు నరేందర్, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మంజుల రఘునాథ్‌రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, మోహన్ గౌడ్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలతో శనివారం కాంగ్రెస్‌లో చేరారు.

## అలరించిన శ్రీరామ సంగీత మాధుర్యగానం



మాదాపూర్‌లోని అన్నమాచార్య బావనా వాహినిలో పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో శనివారం అన్నమాచార్య బావనా వాహిని విద్యార్థులతో కలిసి సంగీత కార్యక్రమం నిర్వహించారు. అన్నమ స్వరార్చన శ్రీరామ కర్ణాటక సంగీత పాఠశాల నుంచి గురువు జొన్నలగడ్డ మాధురి శిష్యబృందం కేశవ హరిచరణ్, స్వేచ్ఛారెడ్డి, తరుణ్ బాలాజీ, శ్రీకృతి, లితిక, శరణ్య, లలిత సౌజన్య సంకీర్తనలు ఆలపించారు. కళాకారులను డాక్టర్ శోభరాజు అభినందించి శాలువాతో సన్మానించారు. స్వామి వారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

- మాదాపూర్



## నేడు ఎల్లమ్మ కల్యాణం

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 13 : కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్ సమీపంలోని కైత్లాపూర్ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ 4వ వార్షికోత్సవం, ఆషాఢ బోనాల నేపథ్యంలో ఎల్లమ్మ తల్లి కల్యాణం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ కొలుముల సంతోష్ తెలిపారు. భక్తుల కోసం అన్నసమారాధన ఉంటుందన్నారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీషాబాబురావు, కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు హాజరుకానున్నట్లు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

దుండిగల్, జూలై 13 : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన శనివారం సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పీఎస్ పరిధిలోని సాయిపూజ థియేటర్ ఎదురుగా ఉన్న హెవెన్ 18 రెస్టారెంట్ గేటు పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని స్థానికుల నుంచి పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వివరాలు సేకరించే ప్రయత్నం చేయగా..ఆధారాలు లభించలేదు. దీంతో గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేసిన గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వయస్సు 35-40 ఏండ్ల మధ్యన ఉంటుందని, ఒంటిపై నీలిరంగు చెక్స్ షర్ట్ ఉందని, వివరాలు తెలిస్తే సూరారం పీఎస్‌లో గాని, 99080 76799కు గాని తెలియజేయాలని కోరారు.

## రోడ్డు నుంచి వెలువడిన పొగలు



ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సీసీ రోడ్డులోంచి వస్తున్న పొగలు

దుండిగల్, జూలై 13 :గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని శివాలయనగర్‌లో శుక్రవారం రాత్రి నుంచి సీసీరోడ్డుపై చిన్నపాటి గుంత ఏర్పడి పొగలు వెలువడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం మరింత బయపెట్టింది. భూగర్భంలో కరెంట్‌వైర్లు ఏమైనా ఫేజ్ టు ఫేజ్ అయ్యాయా..? లేక వంట గ్యాస్ పైపులైన్ కారణమా.. అనే అయోమయంలో స్థానికులు విద్యుత్ అధికారులకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ఏఈ కృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని కారణాలను గుర్తించారు.రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఎర్తింగ్ వైర్‌పై రంధ్రం పడడంతో పొగ వస్తున్నదని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించామని అటువంటి ప్రమాదం జరగదని తెలిపారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ కార్యవర్గం నియామకం

### కేకేబీ సంస్థ రద్దు చేస్తూ కీలక నిర్ణయం

బాలానగర్, జూలై 13 : బాలానగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం నియామకమైంది. శనివారం బాలానగర్ శోభనకాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తీర్మాణం చేసినట్లు వారు పేర్కొన్నారు. అధ్యక్షుడుగా అంబటి సునిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా టీ వెంకటేశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా అలెక్స్, సలహాదారులుగా డి. చంద్రశేఖర్, ఎన్‌వీ రత్నం, విష్ణువర్ధన్‌రెడ్డి, లోహిత్‌రెడ్డి, తోట శివాజీ, బీ శ్రీనివాస్, సత్యనారాయణ, ఉపాధ్యులుగా డి. ప్రభాకర్, బీవీవీ బాలాజీ, బి. భాస్కర్‌రావు, ఎం శ్రీనివాసరాజు, సంయుక్త కార్యదర్శులుగా కె. అమరేశ్వర్‌రావు, ఆర్. సూర్యం, ఖాజా, ఎస్‌కే చాంద్ పాషాలతో పాటు ఆరుగురు కార్యనిర్వాహక కార్యదర్శులు, ఏడుగురు సభ్యులు ఉన్నారు.

ఈ సందర్భంగా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ.. అసోసియేషన్ సభ్యుల పారిశ్రామికాభివృద్ధి కోసం గత ప్రభుత్వాన్ని స్థలం కేటాయించాలని కోరగా..స్థలం కేటాయించిన విషయం సభ్యులందరికీ తెలిసిందే అన్నారు. స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) ద్వారా కేకేబీ అనే సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధి పాలసీలో సమూల మార్పునకు శ్రీకారం చుట్టి ప్రభుత్వమే అభివృద్ధి చేస్తుందని వెల్లడించారని తెలిపారు.ఈ నేపథ్యంలో కేకేబీ సంస్థ ప్రస్తుతం అవసరం లేనందున రద్దు చేస్తున్నట్లు కమిటీ సభ్యులంతా సమాలోచనలు జరిపి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శనివారం కూరగాయల ధరలు ( కేజీ – రూపాయలు ) టమాటా 51, వం కాయ 28, బెండ 40, పచ్చిమిర్చి 55, బజ్జి మిర్చి 40, కాకర 48, బీర 32, క్యాబేజి 37, ఫ్రెంచ్ బీన్స్ 70, క్యారెట్ 32, కాలీఫ్లవర్ 23, దొండ 35, చిక్కుడు 85, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 65, ఆలు 37, కీరా 25, దోస 19, సోర 11, పొట్లకాయ (1) 18, కందగడ్డ 55, ఉల్లిపొరక 57, ఉల్లిగడ్డ 39, మామిడి కాయ(1) 15 నుంచి 20, అరటి కాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 40, గుమ్మడి 30, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగకాయ(1) 10 నుంచి 12, బొప్పాయి 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అ ల్లం 200, వెల్లుల్లి 240, చిం తపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9:30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

## సంక్షేమ ఫలాలు అర్హులకు అందించాలి



ప్రభుత్వ సలహాదారుడు నరేందర్‌రెడ్డిని కలిసిన కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 13 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలని ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రభుత్వ సలహాదారుడిని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి.. స్థానికుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. సమాజంలోని పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, వేణు, సంజీవరావు, మేకల మైకల్, లక్ష్మణ్, వెంకటేశ్వర్‌రావు, సునీల్ యాదవ్, రాఘవేంద్రరావు, పుష్పరెడ్డి, సంతోష్, అరవింద్‌రెడ్డి, శ్రీకాంత్ పటేల్ ఉన్నారు.

## వాకింగ్‌ట్రాక్‌ను అభివృద్ధి పరచాలి



కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన అంబీర్‌చెరువు వాకర్స్ ప్రతినిధులు



సీతారామ చంద్ర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, జూలై 13 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబీర్ లేక్ వాకర్స్ ప్రతినిధులు శనివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) కలిశారు. చెరువుగట్టుపై ఉన్న వాకింగ్‌ట్రాక్‌ను అభివృద్ధి పరచాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేఎస్ఆర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను అందుబాటులో ఉంటానని, అంబీర్‌లేక్ వాకర్స్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ఆయనను కలిసి విజ్ఞప్తి చేయగా స్థానికంగా నెలకొన్న ప్రతీ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆషాఢం వారాహి నవరాత్రులలో భాగంగా శనివారం 7 రోజున శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని, శ్రీసీతారామచంద్ర స్వామివారి ఆలయాన్ని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో అంబీర్‌చెరువు వాకర్స్ ప్రతినిధులు సామ్రాజ్యలక్ష్మి, సాంబశివరావు, భరత్ పాల్గొన్నారు.



## ఆరోగ్యమే మహాభాగ్యం..

ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచిగా చదవుకుంటారని మూసాపేట పంచశీల పాఠశాల చైర్మన్ డి.శ్రీనివాస్ అన్నారు. శనివారం పాఠశాలలో తేజేశ్వరావు వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్లు తేజేశ్వర్ రావు, తన్మయ్, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ

## వైభవంగా వారాహి అమ్మవారి నవరాత్రులు

**నేరేడ్‌మెట్, జూలై 13:** శ్రీవారాహి అమ్మవారి నవరాత్రుల సందర్భంగా ఓల్డ్ అల్వాల్‌లోని శ్రీ తిరుక్కన్ మహాసింహవరాహి అమ్మవారి ఆలయంలో వైభవంగా నవరాత్రులు జరుగుతున్నాయని వ్యవస్థాపకులు అష్టమసిద్ది ఉపాసకులు ప్రొఫెసర్ డా. నరేన్ చక్రవర్తి అన్నారు. శనివారం విశేష అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారాహి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The Public in General are hereby informed that my client Sri. Bhavesh Jain (sheth) S/o Ramesh Kumar R/o H.No. 4-2-122, Hill Street, Bhoiguda, Secunderabad lost his original Sale deed dt. 05.01.2007 under which he purchased an open Plot bearing No. E-59, admeasuring 273 Sq, yds or 228.22 Sq,mts, forming part of Sy. Nos. 540, situated at Bowrampet Village, Qutubullapur Mandal, now Medchal - Malkajgiri Dist which is regd as doct. No. 370/07 while he was travelling to RTC Cross Roads, Hyderabad from his residence in RTC bus.

Finders may please hand over the same under signed who will be suitably rewarded.

**M/s M.Goverdhan Reddy**
**R.Sai Raj Reddy, S.Chandrakanth**
Advocates
Address: Plot No.6, Sri Malani colony, Tarbund, Secunderabad-9.
**Ph.No.9866118803**